# ఈనాడు

## తూర్పుగోదావరి

బుధవారం 4 ఏప్రిల్ 2018 •• 16 పేజీలు


## సిద్ధాంత వ్యాసాలకు ఆమోదముద్ర

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: జేఎన్టీయూకే మంగళవారం పలువురి సిద్ధాంత వ్యాసాలకు ఆమోదముద్ర వేసింది. వారిలో బి.వెంకటేశ్వరరావు, భారతీ శివాజీరావు పాటిల్, ఆర్.రాంబాబుల సిద్ధాంత వ్యాసాలకుగాను పీహెచ్‌డీ అవార్డు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలో లభించిందిందని వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



## తూర్పుగోదావరి

16+4

బుధవారం 4 ఏప్రిల్ 2018


## యూసీఈకేకు 97వ ర్యాంకు

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 3:** నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2018కు గాను ఇంజనీరింగ్ విభాగంలో ప్రకటించిన ర్యాంకుల్లో కాకినాడ జేఎన్టీయూలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యూసీఈకే)కు 97వ ర్యాంకు లభించింది. 9 విభాగాల్లో కేంద్ర మంత్రి ప్రకాష్‌జవదేకర్ ర్యాంకులను విడుదల చేయగా వాటిలో 7 విభాగాల్లో ఆంధ్ర ప్రదేశ్‌కు చోటు దక్కింది. విశ్వవిద్యాలయాల విభాగంలో ఆంధ్రా విశ్వ విద్యాలయానికి 22వ ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో ఆంధ్రా విశ్వ విద్యాలయానికి 65వ ర్యాంకు వచ్చింది.

## ముగ్గురి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా ఆమోదం

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 3:**

పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు బి.వెంకటేశ్వరరావు, భారతీశివాజీరావుపాటిల్, ఆర్.రాంబాబు సిద్ధాంత వ్యాసాలకు జేఎన్టీయూకే పీహెచ్‌డీలుగా ఆమోదముద్ర వేసినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. వెంకటేశ్వరరావుకు సీఎస్సీ విభాగంలోనూ, శివాజీరావుపాటిల్‌కు ఫార్మసీ విభాగంలోనూ, రాంబాబుకు సీఎస్ఈ విభాగంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు. వెంకటేశ్వరరావు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎరోనాటికల్ ఇంజనీరింగ్ సీఎస్ఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గాను, పాటిల్ మహారాష్ట్ర సిర్పూర్‌లోని ఆర్‌సీ పటేల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను, రాంబాబు రాజమహేంద్రవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో సీఎస్ఈ విభాగాధిపతిగాను విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

## మీకు తెలుసా?

**జేఎన్‌టీయూ(కాకినాడ):** కాకినాడలో ఉన్న పీఆర్ కాలేజీ (పిఠాపురం రాజావారి కాలేజీ) ప్రారంభించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఇదే అతిపెద్ద కాలేజీగా ఉండేది. ఎందరో ప్రముఖులు ఇక్కడే చదువుకోవడానికి వచ్చేవారు. ఎందుకంటే హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ఉండేది..ఆంధ్రాకి వచ్చేసకి ఆ యూనివర్సిటీ స్థాయిలో పీఆర్‌కాలేజీ మాత్రమే ఉండేది. ఆరోజుల్లో ఈ కాలేజీలో సీటు సంపాదించారంటే ఇప్పుడు ఎంసెట్‌లో ర్యాంకు వచ్చినట్టే ఉండేది. విశాఖపట్నంలో ఆంధ్రాయూనివర్సిటీ కట్టేవరకు పీఆర్ కాలేజీ ప్రభ వెలుగుతూనే ఉండేది. ఎందరెందరో మహానుభావులు నాడు విద్యార్థుల్లా నడయాడిన విద్యాలయంగా పీఆర్ కాలేజీ చిరస్మరణీయంగా చరిత్రలో నిలుస్తుందని చెప్పవచ్చు.